MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణ దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
క్రైమ్ మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శుక్రవారం 24 -10-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

## పాల్వంచలో ఇందిరమ్మ ఇళ్ల ఎంపికపై ఆగ్రహం

# పేదల కలలపై రాజకీయనీడ



- ఎంపికల్లో మాజీ సర్పంచుల ఆధిపత్యం %-% పారదర్శకతపై ప్రశ్నలు.
- ప్రభావశీలుల జోక్యం %-% పేదలకు దూరమవుతున్న ‘ఇందిరమ్మ’ కల.
- ఇళ్ల జాబితాల్లో పాత లబ్ధిదారుల పేర్లు %-% కొత్త వివాదం.
- నిజమైన పేదలు,వితంతువులు, దివ్యాంగులు పక్కనబెట్టబడ్డారు.
- గ్రామసభలు లేకుండా లబ్ధిదారుల ఎంపిక- అధికారుల మౌనం ఆశ్చర్యం.
- ఇళ్లు మంజూరులో పొరపాట్లు -సెక్రటరీలపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.
- “ప్రజా పాలనలో పారదర్శకత కావాలి” -గ్రామస్థుల డిమాండ్.
- రాజకీయ ప్రభావం లేకుండా పథకం అమలు చేయాలంటూ ప్రజల ఆకాంక్ష.
- అర్హులైన పేదలకు ఇళ్లు కేటాయించాలని అధికారులను కోరిన స్థానికులు.

2లో

## సింగరేణి కీలక ఖనిజ రంగంలో మరో ముందడుగు....

- సింగరేణిలో అరుదైన ఖనిజాల ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు సంసిద్ధం
- త్వరలోనే పైలట్ ప్లాంటు నిర్మాణం
- సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్.

2లో



## పోలీసు అమరులు చేసిన త్యా గాలను ప్రతి ఒక్కరు స్మరించు కోవాలి

- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్
- పట్టణంలో భారీ ఎత్తున సైకిల్ ర్యాలీ
- స్వయంగా సైకిల్ ర్యాలీలో పా ల్గొని, ర్యాలీ పూర్తి చేసి, సిబ్బం దికి ఆదర్శప్రాయంగా నిలిచిన జిల్లా ఎస్పీ
- ఉత్సాహంగా పాల్గొన్న పోలీసు అధికారులు, సిబ్బంది
- 100 సైకిలతో పట్టణ ప్రధాన పురవీధుల గుండా అమరవీరు లను స్మరించుకుంటూ కొనసా గిన సైకిల్ ర్యాలీ
- జోహార్, జోహార్ అమర వీరు లకు జోహార్, అంటూ నినాదా లతో కొనసాగిన సైకిల్ ర్యాలీ

2లో



## పాల్వంచలో ఇందిరమ్మ ఇళ్ల ఎంపికపై ఆగ్రహం

# పేదల కలలపై రాజకీయ నీడ

**ఖమ్మం,(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ ప్రభుత్వం పేదల సొంత ఇంటి కలను సాకారం చేసేందుకు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్లు పథకం పాల్వంచ మండలంలో వివాదాల తాలూకు వేదికగా మారింది. గ్రామస్థులు, పేద కుటుంబాలు ఈ పథకం పట్ల ఆశతో ఎదురుచూస్తున్నప్పటికీ, ఎంపికల ప్రక్రియలో మాజీ సర్పంచులు, పార్టీ నాయకుల ఆధిపత్యం కారణంగా అవకతవకలు చోటుచేసుకుంటున్నాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామసభలు నిర్వహించకుండా లబ్ధిదారులను ఎంపిక చేయడం, అధికారుల మౌనం,ప్రభావశీలుల జోక్యం పేదల హక్కులను కోల్పోయే పరిస్థితి సృష్టించాయి. గ్రామపంచాయతీల్లో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ కమిటీలలో మాజీ సర్పంచులే ప్రధాన స్థానాల్లో ఉండటంతో పథకం పారదర్శకతపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి.గత ఎన్నికల్లో తమకు వ్యతిరేకంగా వ్యవహరించిన వారిని విస్మరించి, అనుచరులకు మాత్రమే ఇళ్లు కేటాయిస్తున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. "గత పాలనలో పంచాయతీల్లో వర్కులు చేపట్టి లాభాలు పొందిన వారు ఇప్పుడు ఇందిరమ్మ కమిటీల్లో తమ అనుకూలకు మాత్రమే పేరులను చేరుస్తున్నారు.ఎన్నికల నాటిఫికేషన్ దృష్ట్యా నచ్చిన వారికే ఇళ్లు ఇస్తున్నారు"అని కొందరు గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల ఎంపికల్లో మరో వివాదం గతంలో ఇల్లు పొందిన లబ్ధిదారుల పేర్లు మళ్లీ జాబితాల్లో కనిపించడం.ఇప్పటికే సొంత ఇళ్లు కలిగిన వారిని మళ్లీ ఎంపిక చేయడం ఎలా సాధ్యం అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.పది ఎకరాల భూమి ఉన్న రైతుల పేర్లు,ప్రభుత్వ ఉద్యోగులు,కాంట్రాక్టు ఉద్యగులు పేర్లు కూడా లిస్టుల్లో ఉండగా, నిజమైన పేదలు,వితంతువులు, దివ్యాంగులు మాత్రం పక్కకు నెట్టబడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.గ్రామపంచాయతీ సెక్రటరీలు మాజీ సర్పంచుల ఒత్తిడికి లోనవుతున్నారన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.పథకం అమలులో అధికారుల పాత్ర మౌనంగా మారడంతో ప్రజల్లో అనుమానాలు మరింత పెరిగాయి. ప్రభుత్వం మొదటి విడతలో 4.5 లక్షల ఇళ్ల నిర్మాణం కోసం ప్రతి లబ్ధిదారికి రూ.5 లక్షల చొప్పున మంజూరు చేసింది. ఎల్-1, ఎల్-2, ఎల్-3 జాబితాల ఆధారంగా ఎంపికలు జరగాలని,జాబితాలు గ్రామసభల్లో ప్రదర్శించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. కానీ పాల్వంచ మండలంలో ఈ విధానాలు కేవలం పత్రాలపైనే మిగిలిపోయాయి.పంచాయతీ సెక్రటరీలు పొరపాట్లు చేస్తూ ఒకరికి బదులు మరొకరికి ఇళ్లు మంజూరు చేస్తున్నారని ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి.

# సింగరేణి కీలక ఖనిజ రంగంలో మరో ముందడుగు....

**మంచిర్యాల ,23,అక్టోబర్ ,(క్రైమ్ మిర్రర్):** సింగరేణి సంస్థ తన వ్యాపార విస్తరణ చర్యలో భాగంగా కీలక ఖనిజ రంగంలో కూడా ప్రవేశించాలని నిర్ణయించిన నేపథ్యంలో ఈ దిశగా మరో ముందడుగు వేసింది. రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు సింగరేణి ప్రాంతంలో రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ గుర్తించి ఉత్పత్తి చేయడానికి ఒక ప్రయోగాత్మక ప్లాంటు నిర్మాణం చేపట్టాలని నిర్ణయించింది. ఈ మేరకు హైదరాబాద్ సింగరేణి భవన్ లో గురువారం కేంద్ర ప్రభుత్వ అధికారిక పరిశోధన సంస్థ ఎన్.ఎఫ్.టి.డి.సి (నాన్ ఫెర్రస్ మెటీరియల్స్ టెక్నాలజీ డెవలప్ మెంట్ సెంటర్) తో ఒక ఒప్పందం కుదుర్చుకుంది. ఈ కార్యక్రమంలో సింగరేణి సంస్థ తరఫున ఛైర్మన్ మరియు ఎండీ ఎన్. బలరామ్, ఎన్.ఎఫ్.టి.డి.సి నుంచి ఎన్ఎఫ్టిడీసీ డైరెక్టర్ బాలసుబ్రమణియన్ ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఈ వివరాలను సిఎండీ ఎన్. బలరామ్ వివరించారు . రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం సింగరేణి సంస్థ తన వ్యాపార విస్తరణ చర్యలను మరింత వేగవంతం చేస్తుందని, దీనిలో భాగంగా సింగరేణి ప్రాంతంలో లభ్యమవుతున్న రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ఉనికిని తెలుసుకోవడానికి, లభ్యమవుతున్న రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ను ఉత్పత్తి చేయడానికి ప్రయోగాత్మకంగా ఒక ప్లాంట్ ను కొత్తగూడెం ప్రాంతంలో ఏర్పాటు చేయాలని నిర్ణయించామని తెలిపారు . దీనికి సంబంధించిన సాంకేతిక సహాయాన్ని ఎన్.ఎఫ్.టి.డి.సి సంస్థ నుంచి తీసుకుంటున్నామన్నారు. ఈ ప్రయోగాత్మక ప్లాంట్ లో సింగరేణి ఓవర్ బర్డెన్ మట్టిలో లభించే రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ తో పాటు, సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం నుంచి వెలువడే ఫ్లై యాష్ లోను, ఇతర వేస్ట్



మెటీరియల్స్ లోను లభ్యమయ్యే రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ను గుర్తిస్తామని, ప్రయోగాత్మకంగా వీటిని ఉత్పత్తి చేయడం కూడా జరుగుతుందన్నారు. రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ లభ్యతా శాతం, ఉత్పత్తికి గల అవకాశాలు, వ్యాపార కోణంలో లాభదాయకత తదితర విషయాలను దృష్టిలో పెట్టుకొని తదుపరి పెద్ద ఎత్తున ప్లాంట్లను ఏర్పాటు చేసే అవకాశం ఉందన్నారు. ఈ సందర్భంగా ఎన్.ఎఫ్.టి.డి.సి ఉన్నతాధికారులు మాట్లాడుతూ, సింగరేణి సంస్థలో తాము ఇప్పటికే పరిశోధనలు ప్రారంభించామని, కొన్ని కీలక ఖనిజాలు ఓవర్ బర్డెన్ మట్టిలోనూ, సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం నుండి వెలువడే ఫ్లై యాష్ లోను ఉన్నట్లు గుర్తించామని, కొత్తగా స్థాపించనున్న పైలట్ ప్లాంటు ద్వారా మరింత సమగ్రమైన సమాచారం లభించనుందన్నారు. సింగరేణి సంస్థతో కలిసి పనిచేయడం తమకు ఏంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్రక్రమంలో సింగరేణి డైరెక్టర్ (పి అండ్ పి) కె.వెంకటేశ్వర్లు, జీఎం(కో ఆర్డినేషన్, మార్కెటింగ్) టి. శ్రీనివాస్, జీఎం (బిజినెస్ డెవలప్మెంట్) రాందాస్, జీఎం (ఎక్స్ ప్లోరేషన్) శ్రీనివాసరావు, ఎన్.ఎఫ్.టి.డి.సి డిప్యూటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ లోకేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.



## పోలీసు అమరులు చేసిన త్యా గాలను ప్రతి ఒక్కరు స్మరించు కోవాలి


**ఆదిలాబాద్ :** అమరవీరుల సంస్మర ణ వారోత్సవాల సందర్భంగా గురువారం సాయంత్రం 6:30 గంటలకు స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద ఏర్పాటు చేసిన సైకిల్ ర్యాలీ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ ముఖ్య అతిథిగా పా ల్గొని, కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అమర వీ రుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా గురువారం సైకిల్ ర్యాలీని ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ సైకిల్ ర్యాలీ ముఖ్య ఉద్దేశం పోలీసు అమర వీరులు చేసిన త్యాగాలను జి ల్లా ప్రజలకు తెలియజేయాలని సదుద్దేశంతో, పోలీసులు చేసే కఠినతరమైన విధులను ప్రజల కు తెలియజేయాలనే ఉద్దేశం తో నిర్వహించడం జరుగుతుం దని అన్నారు. ఈ ర్యాలీ పట్ట ణంలోని స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద గల తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద జెం డా ఊపి ప్రారంభమై ఎన్టీఆర్ చౌక్, వినాయక్ చౌక్, దేవి చం ద్ర చౌక్, గాంధీ చౌక్, అంబేద్క ర్ చౌక్, నేతాజీ చౌక్, బసవేశ్వ ర చౌక్, బస్టాండ్ మీదుగా స్థాని క ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ప్రాం గణం లో ముగిసింది. ఇలాంటి ప్రజాహిత కార్యక్రమాలు పోలీ సు అమరవీరులను అనుని త్యం స్మరించుకుంటూ, నిరంత రం ప్రజలలో చిరస్మరణీయం గా ఉండటానికి నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇ లాంటి కార్యక్రమాలను నిర్వహి స్తూ ప్రజలలో పోలీసుల స త్సంబంధాలను మెరుగు పరు చుకుంటూ, పబ్లిక్ పోలీస్ రిలే షన్ ను పెంపొందించాలని తె లిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి సురేందర్ రావు, డీఎస్పీలు పోతారం శ్రీని వాస్, ఎల్ జీవన్ రెడ్డి, కమతం ఇంద్ర వర్ధన్, పట్టణ సిఐలు, రి జర్వ్ ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు సి బ్బంది తదితరులు పాల్గొన్నా రు.



# రైతులను నట్టేట ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వం

**బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి**

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** భారతీయ జనతా పార్టీ వలిగొండ మండల శాఖ అధ్యక్షుడు బోళ్ల సుదర్శన్ ఆధ్వర్యంలో వలిగొండ మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయం వద్ద రైతు సమస్యలపైన బిజెపి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి హాజరై వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గడిచిన రెండు సంవత్సరాల కాలంలో రైతులకు ఇచ్చినటువంటి ఎలాంటి హామీలను నెరవేర్చలేదని,రైతుల కళ్ళల్లో,ఐకెపి సెంటర్లో అకాల వర్షాలతో తడిసిన వరి ధాన్యం,అయినా పేరుకు ఐకెపి సెంటర్ల వద్ద రిబ్బన్ కటింగ్లు చేయడం జరిగిందని, ఇంతవరకు కాంటలు ప్రారంభించలేదని వారు ఎద్దేవ చేశారు. అలాగే ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చినటువంటి ఆరుగ్యారంటీలను అమలు చేయలేక చేతులెత్తేసిందని, స్థానిక ఎమ్మెల్యే కనీసం ప్రత్యేక శ్రద్ధ వహించి జిల్లాలోని అన్ని ఐకెపి సెంటర్లను వెంటనే ప్రారంభించేటట్టు, కలెక్టర్ సంబంధిత అధికారులు చొరవ చూపి రైతులను ఇబ్బంది పెట్టకుండా ధాన్యం కొనుగోలు చేయాలని వారు ప్రభుత్వం డిమాండ్ చేశారు.అదేవిధంగా పత్తి రైతులను కూడా రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని లేని యెడల కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. అనంతరం ఆర్ ఐ కి మెమోరండం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సీ ఎన్ రెడ్డి,జిల్లా నాయకులు బంధారపు లింగస్వామి,రాచకొండ కృష్ణ,కనతాల అశోక్ రెడ్డి,బందార పూ రాములు,కందుల తానేష్ గౌడ్,బోడిగే ఆనంద్, పోలు నాగయ్య, మైసొల్ల రామనర్సు, బిజెపి మండలపదాధికారులు లోడే లింగస్వామి గౌడ్, మండల ఉపాధ్యక్షులు గంగాధరి దయాకర్, మందుల నాగరాజు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు కొత్త రామచంద్రు, యువ మోర్చా





మండల అధ్యక్షులు మందడి రంజిత్ రెడ్డి, పిన్నింటి నరేందర్ రెడ్డి, పార్టీ మండల నాయకులు అంబరీష, బుంగమట్ల మహేష్, సందీప్ రెడ్డి,నరేందర్ రెడ్డి శశికాంత్ కీర్తి వెంకటేశం, శివరంజన్ రెడ్డి, గోవర్ధన్ చారి, సురేష్ సందీప్ గౌడ్, బుంగమట్ల పెద్ద మహేష్, సోమ శ్రవణ్, నారిలింగస్వామి వివిధ గ్రామాల పార్టీ సీనియర్ నాయకులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు,పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధి కోసమే సీఎంనీ కలిసా:పోచారం శ్రీనివాస్ రెడ్డి

**బాన్సువాడ క్రైమ్ మిర్రర్:** బాన్సువాడ నియోజకవర్గ అభివృద్ధి కోసమే సీఎం రేవంత్ రెడ్డిని కలిశానని తెలంగాణ ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు బాన్సువాడ నియోజకవర్గ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.గురువారం బాన్సువాడ పట్టణంలో లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి,షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ....బాన్సువాడ నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కోసం మాత్రమే సీఎం రేవంత్ రెడ్డినీ కలిశానని,సీఎం దగ్గర నా స్వార్థం కోసం వెళ్లినట్టు నిరూపిస్తే,రాజీనామా చేసేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు.తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గా ఉన్న సమయంలో మాజీ సీఎం కేసీఆర్ బాన్సువాడ నియోజకవర్గనికి అడిగినన్ని నిధులు మంజూరు చేశారని,గుర్తు చేశారు.నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే నిధులు అవసరమని అందుకే సీఎం రేవంత్ రెడ్డిని కలిశానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్,వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షులు పిట్లా



శ్రీధర్,బాన్సువాడ సొసైటీ చైర్మన్ కృష్ణారెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్,కామారెడ్డి జిల్లా మైనారిటీ అధ్యక్షులు అబ్దుల్ కలిక్,మాజీ ఎంపీపీ ఎజస్,కాంగ్రెస్ పార్టీ నాయకులు నార్ల రవీందర్,నార్ల సురేష్,నార్ల ఉదయ్,మోహన్ నాయక్,గోపాల్ రెడ్డి,ఎండి దావూద్,వహబ్,ఆఫ్రోజ్,ఆయా మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రజా బాట కార్యక్రమం

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాబాట కార్యక్రమాన్ని గురువారం స్థానిక విద్యుత్ ఏఈ జె నరసింహ ఆధ్వర్యంలో చేపట్టారు.ఈ సందర్భంగా ఏఈ మాట్లాడుతూ ప్రతి మంగళ గురు శనివారాలలో విద్యుత్ ట్రాన్స్ఫార్ల మధ్య ఉన్న లూజు వైర్ల సమస్యలతో పాటు చెట్ల పొదలను తమ సిబ్బందితో కలిసి తొలగిస్తున్నట్లు ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో లైన్ మెన్స్ పబ్బు కృష్ణ, నల్ల రాములు, అసిస్టెంట్ లైన్మెన్ పరుశురాం, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.





# ఎమ్మెల్యే కుంభంకు బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక అందజేత

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలోని శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి వారి చేతుల మీదుగా కరపత్రాలు గోడపత్రిక ఆవిష్కరణ చేయడం జరిగింది. తదుపరి ఎమ్మెల్యే కి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక అందజేసి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించడం జరిగిందని, దేవస్థాన కార్య నిర్వహణ అధికారి సల్వాది మోహన్ బాబు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ కుమార్ రెడ్డి, ధర్మకర్తలు కొడితల కరుణాకర్,ఆరూర్ వెంకటేష్, మైళ్ళ అంజయ్య,బండి రవికుమార్,గుండు జగన్మోహన్ రెడ్డి, ఈతాప రాములు, జక్కల కేతమ్మ, మైసొల్ల వెంకటేశం, కొమిరె బాలేశ్వర్, కందుల శీను, అర్చకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రజక సంఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** సామాజికంగా, రాజకీయ, ఆర్థిక, విద్యా పరంగా అత్యంత వెనుకబడిన రజకులను ఎంబీసీలుగా గుర్తించాలని రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షులు చెర్కు పెద్దులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.చిట్యాల మండల కేంద్రంలో గురు వారం నాడు రజక వృత్తిదారుల సంఘం 25 వ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన జెండా ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు.వృత్తిదారుల హక్కుల కోసం, ఆత్మ గౌరవం, ఉపాధి కోసం నిరంతరం రజక వృత్తిదారుల సంఘం పనిచేస్తుంది అని అన్నారు.బిసి డిక్లరేషన్ లో రజక వృత్తిదారుల కు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు యాదయ్య, జిల్లా కమిటీ సభ్యులు అక్కెనపల్లి నాగయ్య, పాలమాకుల అర్జున్,రుద్రారపు పెద్దులు,నలపరాజు శేఖర్, రాములు, సైదులు అంజయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం నవంబర్ 4 న జరిపే వృత్తిదారుల సంఘం చిట్యాల మండల మహా సభ కరపత్రాలు విడుదల చేశారు.





## రఘుపతిపేటలో సీసీ కెమెరాల ఏర్పాటు

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** మండల పరిధిలోని పేట గ్రామంలో గ్రామస్తుల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. కమ్యూనిటీ అవేర్నెస్ ప్రోగ్రాంలో భాగంగా ఏర్పాటుచేసిన 12 సీసీ కెమెరాలను గురువారం కల్వకుర్తి డీఎస్పి వెంకటేశ్వర్లు సిఐ నాగార్జున ఎస్సై మాధవరెడ్డి లతో కలిసి ప్రారంభించారు సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వలన గ్రామం నిఘా వ్యవస్థలో ఉంటుందని ఎక్కడ ఎలాంటి సంఘటనలు జరిగిన నిందితులను గుర్తించడానికి సిసి కెమెరాలు ఎంతో దోహదపడతాయని వారన్నారు గ్రామంలోని ప్రజలంతా ఐక్యమత్యంతో కలిసి మెలిసి ఉంటూ చిన్నచిన్న సమస్యలు వచ్చినా స్థానికంగానే పరిష్కరించుకునే విధంగా చూసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామస్తులు హరీష్ రెడ్డి, మాజీ సర్పంచ్ బాలస్వామి తదితరులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తికి తీవ్ర గాయాలు

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గోల్నేపల్లి గ్రామానికి చెందిన అవిశెట్టి శ్రీశైలం బైక్ పై వాళ్ళ బంధువుల ఊరైన సంగెం గ్రామానికి బయలుదేరాడు వర్కట్పల్లి గ్రామములో కుక్క అడ్డం రావడం తో కింద పడ్డాడు తీవ్ర గాయాలు అయ్యాయి అతన్ని 108 అంబులెన్స్ లో ప్రథమ చికిత్స అందించి భువనగిరి జిల్లా హాస్పిటల్ కు తరలించినట్లు108 సిబ్బంది,ఈఎంటి సాలయ్య పైలెట్ సురేష్ తెలిపారు.



# గాదరి కిషోర్ స్థాయికి మించి మాట్లాడడం తగదు

- కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి పోకల దేవదాసు.

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మున్సిపాలిటీ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి పోకల దేవదాసు మాట్లాడుతూమీడియా ముందుకు రాగానే హీరోగా ఫీల్ అయ్యి మాట్లాడడం తగదని , గతంలో తుంగతుర్తి లో కౌంటింగ్ విషయంలో అవకతవకలు చేసి గెలిచిన పరిస్థితి గుర్తు ఉంచుకోవాలని , నీ నియోజకవర్గ పరిధిలో ఇసుక మాఫియా , దొంగ నోట్ల చెలామణి చేశావని గతంలో నిన్ను ఎన్నుకున్న ప్రజలే నీకు తగిన బుద్ధి చెప్పారని గుర్తు చేశారు. ఓయూ విద్యార్థి ముసుగులో తెలంగాణ రాష్ట్ర సెంటిమెంట్ ను అడ్డం పెట్టుకొని ఎమ్మెల్యే పదవి వరించిందని , రెండుసార్లు ఎమ్మెల్యే గా గెలిచిన నీవు ఏ రోజు అయిన ఓయూ విద్యార్థుల



కోసం కేసీఆర్ దగ్గర కొట్లాడినవా అని, మంత్రి, ఎంపీ కు క్షమాపణ చెప్పాలని దేవదాస్ అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాటం వెంకన్న , మాజీ ఎంపీటీసీ ఎద్దులపూరి కృష్ణ , శిలివేరు శేఖర్ , కోనేటి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాలలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

- ఆహార నాణ్యతపై దృష్టి
- విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు
- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** ఆశ్రమ పాఠశాలలో హాస్టల్లో ఉండి చదువుకుంటున్న విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు వచ్చినా సహించేది లేదని హాస్టల్ వార్డెన్లు వర్కర్లు విద్యార్థుల పట్ల జాగ్రత్తగా ఉండాలని జిల్లా కలెక్టర్ బాదవ సంతోష్ కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గురువారం కల్వకుర్తి పట్టణంలోని గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల ప్రాంగణం, తరగతి గదులు, వంటశాల, నిల్వ గదులు తదితర విభాగాలను పరిశీలించి, విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. ఆశ్రమ పాఠశాల విద్యార్థుల సంక్షేమం పట్ల నిర్లక్ష్యం చూపిన ఎవరినీ ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని కలెక్టర్ హెచ్చరించారు. విద్యార్థులు చదువుతో ఉన్నత లక్ష్యాలను సాధించాలని, జీవితంలో ముందుకు సాగేందుకు విద్యే మూలం అని సూచించారు. కలెక్టర్ ఆహార నాణ్యతను స్వయంగా పరిశీలించి, విద్యార్థినీలతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. రోజువారీ మెనూ ప్రకారం భోజనం అందుతున్నదా లేదా అని ఆరా తీశారు. ఆహార పదార్థాల నిల్వలు, పరిశుభ్రత, వంట సామాగ్రి పరిస్థితి వంటి అంశాలను పూర్తిగా తనిఖీ చేశారు.కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి, కలెక్టర్ విద్యార్థులతోమాట్లాడుతూ.. విద్యార్థులతో ముఖాముఖీగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలు తెలుసుకున్నారు. విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి భవిష్యత్తులో మంచి స్థాయికి ఎదగాలని, తల్లిదండ్రులకు గౌరవం తెచ్చిపెట్టాలని సూచించారు. పదో తరగతి ఫలితాల్లో పాఠశాల 100% ఉత్తీర్ణత సాధిస్తే లక్ష రూపాయల చొప్పున బహుమతి అందజేస్తానని స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి విద్యార్థులకు సూచించారు. సమస్యలను అధిగమించి విద్యార్థులు ఉన్నత లక్ష్యాల వైపుకు అడుగులు వేయాలని సూచించారు. విద్యార్థులకు ఎలాంటి సమస్యలు



లేకుండా అన్ని వసతులు కల్పించి మెరుగైన విద్యానందించేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. పిల్లల భవిష్యత్తు పట్ల అందరూ బాధ్యతగా వ్యవహరించాలి, ప్రభుత్వం నుండి సరిపడా రేషన్ సరఫరా జరుగుతోంది. విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించాలి. అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. అలాగే వంట సిబ్బందికి బియ్యాన్ని ఒకరోజు ముందే శుభ్రం చేసి సిద్ధం చేయాలని, వంట గది పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. స్టోర్ రూమ్, కూరగాయల నిల్వ గదులను పరిశీలించి అవి కూడా చక్కగా ఉంచాలని ఆదేశించారు. విద్యార్థులకు ఉన్నత లక్ష్యాలు ఉండాలి, సమయాన్ని వృథా చేయకుండా విద్యపై దృష్టి పెట్టాలి. కష్టాలు వచ్చినా చదువును పక్కన పెట్టకండి, విద్యార్థులు విషయాన్ని అర్థం చేసుకుంటూ విద్య నేర్చుకుంటేనే మీరు భవిష్యత్తులో విజయవంతం అవుతారు. విద్యార్థులకు అర్థమయ్యే విధంగా సబ్జెక్టు ఉపాధ్యాయులు బోధన పద్ధతులు అవలంబించాలి. విద్యార్థుల అభ్యాస స్థాయిని అర్థం చేసుకొని ఉపాధ్యాయులు బోధించాలని జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట అసిస్టెంట్ ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని యాదమ్మ, స్థానిక తహసిల్దార్ ఇబ్రహీం, పాఠశాల ప్రిన్సిపల్ వీరభద్రం, హాస్టల్ వార్డెన్ కృష్ణవేణి తదితరులు ఉన్నారు.

# కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**పిట్లం క్రైమ్ మిర్రర్:** పిట్లం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డులో గురువారం జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు కళ్యాణ లక్ష్మి 64,షాదీ ముబారక్ 4 లబ్ధిదారులకు చెక్కులను స్థానిక నాయకులతో కలిసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....ప్రతి పేద కుటుంబానికి కళ్యాణలక్ష్మి పథకం ఎంతో ఆసరాగా నిలుస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ రాజ నరేందర్ గౌడ్,మార్కెట్ కమిటీ చైర్మన్ మనోజ్ కుమార్,వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి,సొసైటీ చైర్మన్ శపథం రెడ్డి,వైస్ చైర్మన్,సొసైటీ డైరెక్టర్లు,పాలకవర్గ సభ్యులు,పిట్లం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంబిగే హనుమాన్లు,వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు,లబ్ధిదారులు,తదితరులు పాల్గొన్నారు.



# కోదాడ పట్టణ, నియోజకవర్గ నిరుద్యోగులకు గొప్ప సువర్ణ అవకాశం



**కోదాడ, అక్టోబర్ 23(క్రైమ్ మిర్రర్):** ఈ నెల 25న హుజుర్ నగర్ పట్టణం లో పెర్ల్ ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ స్కూల్ లో ఎస్ఎస్సిఎల్, డిఈఈటి సౌజన్యంతో మంత్రివర్యులు కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి సారధ్యం లో నిర్వహించే మెగా జాబ్ మేళాను కోదాడ పట్టణ, నియోజకవర్గ నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోగలరని టిపిసిసి డెలిగేట్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల అనగా 25 -10-2025 శనివారం ఉదయం 8.30నుంచి సాయంత్రం 5.00గంటల వరకు. హుజూర్ నగర్ పట్టణంలోనీ పేర్లి ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ స్కూల్ లో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. టెన్త్, ఇంటర్, డిగ్రీ, పీజీ, ఐటిఐ, డిప్లమో, బీటెక్, ఫార్మసీ, ఎంబీఏ విద్యార్థులు అర్హులని 18 నుంచి 40 సంవత్సరాల ని ం ు ద ో ్య గ ు ల ు https%://&□fÉ®ýÙà.Ôî\+>±D.%gov.in సైట్ ఓపెన్ చేసి క్యూ ఆర్ కోడ్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోగలరని తెలిపారు. నిరుద్యోగులు వచ్చేటప్పుడు రెండు పాస్ ఫోటోలు, ఐదు సెట్లు రెస్యూమ్ తీసుకొని రాగలరు. ఈ సదావకాశాన్ని నిరుద్యోగ యువతి, యువకులు తప్పక సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# అర్థరాత్రి అపరాత్రి అని ఏమి లేదు

బాలు కత్తుల



**సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 23(క్రైమ్ మిర్రర్):** అరిచేతిలో రంగుల ప్రపంచాన్ని చూస్తూ కండ్ల ముందున్న ఉన్న లోకాన్ని మర్చిపోతున్న యువతరం స్మార్ట్ ఫోన్ కు వ్యసనమై జీవిత లక్ష్యాన్ని చేజార్చుకుంటున్న నవతరం అర్ధరాత్రి అపరాత్రి అని ఏం లేదు బువ్వ తింటున్న పడుకున్న పదిమందిలో ముచ్చట పెడుతున్న ఆఖరికి వర్క్ బిజీ లో ఉన్న ట్రింగ్ ట్రింగ్ అని సౌండ్ వస్తే చాలు ఎక్కడలేని ఉబలాటం ఉరుకుల పెడుతుంది ఎప్పుడెప్పుడని ఓపెన్ చేసి చూడాలని మనసు తొందర పెడుతుంది సెల్ఫోనే జీవితం అన్నంతగా అలవాటైపోయింది బువ్వ లేకున్నా ఉంటారేమో గానీ మొబైల్ లేకపోతే క్షణం కూడా ఉండేలా లేరు నిమిషానికి నిమిషానికి అప్డేట్ చూడకపోతే ఏదో పోగొట్టుకున్నట్టుగా మనసంతా గాయ్ గాయ్ అయినట్టుగా అంతలా మనుషులతో మమేకమైపోయింది స్మార్ట్ ఫోన్ అదే పనిగా మొబైల్ చూస్తూ మునిగిపోయి కాలక్షేపం చేస్తున్నారు సమయాన్ని వృధా చేస్తున్నారు గంటనా,రెండు గంటల కాదు స్పష్టంగా చెప్పలేనంత టైంను కేటాయిస్తున్నారు సుదూర ప్రాంతాల్లో ఉన్న బంధాలను కలుపుతూ మొదలైన పరిజ్ఞానం నేడు సాంకేతిక విప్లవంలో పెను మార్పులు తీసుకొచ్చింది టెక్నాలజీలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తూ ఎప్పటికప్పుడు తన రూపాన్ని మార్చుకుంటూ సంచలనం సృష్టిస్తూ వింతలు ఎన్నో చూపిస్తూ చరిత్ర సృష్టిస్తూనే ఉంది పచ్చని కాపురాలల్లో చిచ్చు కూడా పెడుతుంది వాడుకున్నా వాడికి వాడుకున్నంత అన్నట్టుగా లెక్కకు మించి వాడుతున్న తరుణం అతిగా వాడితే మితిమీరితే ప్రమాదమే అన్న సంగతి మరిచిపోతున్న సమాజం, యువతరం.అవసరానికి వాడితే ప్రయోజనం అనవసరానికి వాడితే అనార్థం అన్న ధ్యాస కూడా కనుమరుగైపోయింది అమాస పున్నానికైనా చదివే బుక్కు తీస్తారో లేదో గాని నిమిషాని కోపారి ఫేస్బుక్ చూడకుండా ఉండలేరు రాత్రికి రాత్రి ఫేమస్ అవ్వాలని ఇన్స్టాగ్రామ్ రీల్స్ మోజులో పడి ప్రాణాలు కోల్పోయింది కొందరైతే బూతులు తిడితేనే వల్గరు భాష మాట్లాడితేనే ఫేమస్ అవుతామని అర్ధ నగ్నంగా కనిపిస్తేనే చిట్టి పొట్టి బట్టలేస్తేనే సెలబ్రిటీ అవుతామని విచక్షణ జ్ఞానం కోల్పోయి యూట్యూబ్ లో రచ్చ రంబోలా చేస్తున్నది మరికొందరు ముక్కు ముఖం తెలియని వాళ్ళతో గంటలు గంటలు సొల్లు వాగుతూ నిత్యం కళ్ళ ముందున్న పక్కనే ఉన్న తోటి మనుషులను మర్చిపోతున్న తరుణం తాతయ్య చెప్పే కథలు లేవు నానమ్మ చెప్పే సూక్తులు లేవు పెద్దలు చెప్పే నాలుగు మాటలు లేవు పక్కన ఏం జరుగుతున్న పట్టించుకునే సోయి లేదు అంతా సెల్ ఫోన్ మాయ దిగజారుతున్న విలువలు దూరమవుతున్న బంధాలు మంచికి ఉపయోగిస్తే మన ఎదుగుదలకు అభివృద్ధికి తోడ్పాటు తెలుసుకోకపోతే తప్పదు గ్రహపాటు ఇకనైనా మేలుకోకపోతే చేజారిన కాలం తిరిగి రాదు చేజార్చుకున్న జీవితం తిరిగి రాదు స్మార్ట్ ఫోన్ అవసరానికి తప్ప అనర్థానికి కాదు జీవితంలో ఒక భాగం తప్ప సెల్ఫోనే జీవితం కాదు

# నాంది కమ్యూనిటీ వాటర్ సర్వీస్ ఆధ్వర్యంలో

విద్యార్థులకు ఉచితంగా సోలార్ స్టడీ లాంప్స్ పంపిణి

**సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 23(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం వావిళ్లపల్లి గ్రామంలోని ఉన్నత ప్రాథమిక పాఠశాలలో" నాంది కమ్యూనిటీ వాటర్ సర్వీస్" ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా సోలార్ స్టడీ లాంప్స్ పంపిణి చేయడం జరిగింది.జిల్లా సరిహద్దు గ్రామాల్లో ఒకటి వావిళ్లపల్లి గ్రామం మౌలిక వసతులకు దూరంగా ఉన్నది.విద్యార్థులు మెరుగైన వసతులు,ప్రోత్సాహన్ని కల్పిస్తే ఉన్నత విద్య చదువే వారి సంఖ్య పెరుగుతుంది అని ప్రధానోపాధ్యాయులు అశోక్ రెడ్డి అన్నారు.సుమారు 10 వేల విలువ గల సోలార్ స్టడీ లాప్స్ విద్యార్థులకు అందించిన ఎన్సిడబ్ల్యూఎస్ సంస్థ వారికి పాఠశాల ఉపాధ్యాయ బృందం ధన్యవాదములు తెలిపారు. ఎన్సిడబ్ల్యూఎస్ అధికారి గిరి బాబు మాట్లాడుతూ ఆరోగ్యావంతమైన మనిషి రోజుకి 3-5 లీటర్లు నీరు త్రాగాలి. విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలి అంటే నిత్యం తమ చేతులను పరిశుభ్రం గా ఉంచుకోవాలి. స్వచ్ఛమైన త్రాగునీరు,చేతుల పరిశుభ్రత పైన అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమం పాఠశాల ఉపాధ్యాయులు,ప్లాంట్ ఆపరేటర్ రాము,గ్రామస్తులు గణేష్,పవన్,సాయి తదితరులు పాల్గొన్నారు.







# చేవెళ్ల బీసీ సంగం అధ్యక్షులు బండమీది వెంకటయ్య ను హౌస్ అరెస్ట్ చేసిన మోకిలా పోలీసులు

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి:** 42%బీసీ రిజర్వేషన్స్ సాధనలో బాగంగా జాతీయ బీసీ సంగం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య రాజ్ భవన్ ముట్టడికి పిలుపునివ్వడం జరిగింది. రాజ్ భవన్ ముట్టడి పిలుపులో భాగంగా చేవెళ్ల బీసీ సంగం అధ్యక్షులు/బీసీ ఉద్యమనాయకులు బండమీది వెంకటయ్య తన స్వగృహం నుండి అనుచరులతో కలిసి రాజ్ భవన్ ముట్టడికి బయలుదేరుతున్న సందర్భంలో బండమీది వెంకటయ్యని ని మోకిల పోలీసులు గృహనిర్భంధం/హౌస్ అరెస్ట్ చేయడం జరిగింది. చేవెళ్ల బిసి సంఘం అధ్యక్షులు బండమీది వెంకటయ్య మాట్లాడుతూ పోలీసుల జులుం నశించాలి 42%రిజర్వేషన్స్ సాదించాలి ఆర్ కృష్ణన్న నాయకత్వం వర్ధిల్లాలి అని ఆయన అన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన డిఎం

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్నిగురువారం డీఎం హరికృష్ణ పరిశీలించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడ్ల కాంట తూనికలను దగ్గరుండి పర్యవేక్షించాలని ఆయన సిబ్బందిని ఆదేశించారు,ఇంకా రైతులు తమ ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా నేరుగా మార్కెట్ కు తరలించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని ఆయన కోరారు,ఇంకా రైతుల నుండి కొనుగోలు ప్రక్రియ ఎలా జరుగుతుందని కూడా నేరుగా అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన చేసుకోండి

- రెండు లక్షల వరకు ప్రమాద బీమా పాలసీ పొందండి...
- దేవరకొండ మునిసిపల్ కమిషనర్ వై సుదర్శన్...

**దేవరకొండ టౌన్ అక్టోబర్ 23 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** తేదీ 23.10.2025 గురువారం రోజు ఉదయం దేవరకొండ మున్సిపాలిటీ కార్యాలయంలో పట్టణ బ్యాంక్స్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి సమావేశం లో మహిళా సంఘాల ఋణం మంజూరి, విధి వ్యాపారుల ఋణం మంజూరి, మరియు కొత్త సంఘాల ఏర్పాటు చేయడం గురించి మాట్లాడడం జరిగింది మరియు ఇట్టి సమావేశం లో మునిసిపల్ కమీషనర్ శ్రీ వై. సుదర్శన్ మాట్లాడుతూ... ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన (%ూమీద్%) కి అందరు వాహనదారుల నుండి దరఖాస్తు స్వీకరించాలి అని మునిసిపల్ సిబంది మరియు మెప్మా రిసోర్స్ పర్సన్ (ఆర్.పి) లకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఇట్టి (%ూమీద్%) భీమా కు సంవత్సరానికి 20 రూపాయిలు చెలిస్తే



ప్రమాదం జరిగినపుడు 2 లక్షల వరకు భీమా వర్తిస్తది అని చెప్పడం జరిగింది. ఇట్టి సమావేశంలో మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస్, డిస్ట్రిక్ట్ మిషన్ కోఆర్డినేటర్ శ్రీ శివాజీ, దేవరకొండ మున్సిపాల్ కమిషనర్ శ్రీ వై. సుదర్శన్ , మెప్మా టీ.ఎం.సీ. జగమంతు, డి. ఇ. ఓ. జహంగీర్ , మరియు మెప్మా ఆర్ పి. లు పాల్గొనడం జరిగింది.

# ముగ్గురు పిల్లల నిబంధనలను ఎత్తివేస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సంతోషకరం

- ఉమ్మడి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మాజీ సెక్రటరీ మహ్మద్ జానీ

**సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 23(క్రైమ్ మిర్రర్):** స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ముగ్గురు పిల్లల నిబంధనలను ఎత్తివేస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉమ్మడి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మాజీ సెక్రటరీ మహ్మద్ జానీ హర్షం వ్యక్తం చేశారు.గత 30 సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న ఈ నిబంధనను ఎత్తివేయడానికి తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గం తీర్మానం చేసిందని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం చాలా సంతోషకరమని,ముగ్గురు పిల్లల నిబంధన ఎత్తివేయడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు



తెలియజేశారు.జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ముగ్గురు పిల్లలు ఉన్న ఎంతోమందికి అవకాశం లభిస్తుందని అన్నారు.ఇలాంటి సాహసోపేత నిర్ణయాలు తీసుకోవడం కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని ఆయన అన్నారు.కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన సంగతి తెలిసిందే.కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా 42% రిజర్వేషన్ బిల్లును ఆమోదించి త్వరగా ఎన్నికలు జరిగే విధంగా సహకరించాలని కోరారు.

# బీసి మహాధర్నాని విజయవంతం చేయండి

- జేఏసీ జిల్లా కన్వీనర్ శాంతి కుమార్

**సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 23(క్రైమ్ మిర్రర్):** 42 శాతం బీసీ రిజర్వేషన్ సాధన కోసం జస్టిస్ ఈశ్వరయ్య చిరంజీవులు, ఐఏఎస్ డాక్టర్ విశారదన్ మహారాజు ఆధ్వర్యంలో జరుగుతున్న మహాధర్నను విజయవంతం చేయాలని జేఏసీ జిల్లా కన్వీనర్ శాంతికుమార్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 24న ఇందిరాపార్క్ వద్ద జరిగే మహాధర్నలో బీసీ మేధావులు, ఉద్యోగులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. అన్ని రంగాలలో నష్టపోతున్న బీసీలకు విద్యా ఉద్యోగం రాజకీయ రంగాలలో జనాభా దమాషా ప్రకారం ప్రాతినిధ్యం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జేఏసీ నాయకులు గాలయ్య, సందీప్, గిరి, వినోద్, బీసీ సంఘం నాయకులు చిలుకల శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు



# అవంచ లో ఉపాధి హామీ పనులపై చర్చ గ్రామసభ నివేదిక

**నర్సాపూర్, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి అక్టోబర్ 23:** అవంచ గ్రామ పంచాయతీ ఆవరణలో ఉపాధి హామీ పనులపై చర్చ జరిపేందుకు గ్రామసభ



నిర్వహించారు అధికారులు. 2026-2027 ఆర్థిక సంవత్సరానికి ఉపాధి హామీ పనులపై చర్చ జరిపి నివేదిక సమర్పించారు. వ్యవసాయ భూములకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడం గురించి చర్చించారు. బర్ల, గొర్ల షెడ్లు, పశువుల సంరక్షణ కోసం షెడ్ల నిర్మాణం గురించి చర్చించారు. కట్టు కాలువలు నీటిపారుదల సౌకర్యాలను మెరుగుపరచడం వంటి అంశాలు చర్చకు వచ్చాయి. వ్యవసాయ అవసరాల కోసం చెరువుల నిర్మాణం పారం ఫాండ్స్, పండ్ల తోటల పెంపకం, ఉపాధి కల్పన మరియు ఆదాయ వనరుల పెంపుదల గురించి గ్రామస్తులతో కలిసి చర్చించారు. ఇతర ఉపాధి హామీ పనులు గ్రామ అభివృద్ధికి సంబంధించిన వివిధ పనులు గురించి చర్చించారు. గ్రామసభను విజయవంతం చేసినందుకు హాజరైన అందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ చర్చల ద్వారా గ్రామ అభివృద్ధికి అవసరమైన ఉపాధి హామీ పనులను గుర్తించి, వాటిని సమర్థవంతంగా అమలు చేయడానికి ప్రణాళికలు రూపొందించబడ్డాయి. ఈ గ్రామ సభలో గ్రామ పెద్దలు, ఉపాధి హామీ కూలీలు, మాజీ సర్పంచ్ కర్ణకర్, మధుసూదన్ రెడ్డి, వార్డు మెంబర్లు, పంచాయతీ కార్యదర్శి మల్లేశం, టెక్నికల్ అసిస్టెంట్ మురళి, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేశం, జిపిఓ హేమలత, ఎఎఫ్ఓ, శ్రీధర్, రాము తదితరులు పాల్గొన్నారు.



# పిట్లంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**పిట్లం క్రైమ్ మిర్రర్:** కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డులో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని గురువారం జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు కొబ్బరికాయ కొట్టి,పూజా కార్యక్రమాల అనంతరం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....రైతులు దళారులకు అమ్మి మోసపోవద్దని,ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల్లోని అమ్మాలని ప్రభుత్వం రూ.2,400 మద్దతు ధర నిర్ణయించిందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిట్లం మార్కెట్ కమిటీ చైర్మన్ మనోజ్,వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి,సొసైటీ చైర్మన్ శపథం రెడ్డి, వైస్ చైర్మన్ దాకూరి వెంకట్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సొసైటీ సీఈఓ సంతోష్ రెడ్డి,అగ్రికల్చర్ ఆఫీసర్ ప్రదీప్ రెడ్డి,పిట్లం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంబీగే హనుమాన్లు,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మందడి బలరాం రెడ్డి,పిట్లం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీల ఈకెవైసీ వేగవంతం చేయాలి

**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు, ఉపాధి హామీ ఈకేవైసీ ప్రక్రియను వేగవంతం చేయాలని ఉపాధి హామీ అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ టీ.పవన్ కుమార్ ఆదేశించారు. నూతనకల్ ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం ఆయన ఈకేవైసీ, రిజెక్టెడ్ ట్రాన్సాక్షన్లు, ఇందిరమ్మ ఇళ్ల ప్రోగ్రెస్‌పై సమీక్ష నిర్వహించారు. పనుల వేగం పెంచి మండలాన్ని అభివృద్ధి పథంలో ఉంచాలన్నారు. ఈనాటి కార్యక్రమంలో ఎంపీడీవో పి.సునీత,ఏపిఓ మామిడి శ్రీరాములు, ఎంపిఓ శశికళ, టెక్నికల్ అసిస్టెంట్ స్వరూప, తదితరులు పాల్గొన్నారు.



# 2026 ఖరీఫ్ నాటికి సారునీరు అందేలా సీతారామ పాలేరు కెనాల్ పనులు పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- పెండింగ్ భూసేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి
- సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు 16వ ప్యాకేజీ పాలేరు లింకు కెనాల్ టన్నెల్ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్





**ఖమ్మం(క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** 2026 ఖరీఫ్ సీజన్ నాటికి సారునీరు అందించే విధంగా ప్రణాళికతో సీతారామ పాలేరు కెనాల్ టన్నెల్ పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, తిరుమలాయపాలెం మండలంలోని బీరోలు, దమ్మాయిగూడెం లలో జరుగుతున్న సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు 16వ ప్యాకేజీ లోని పాలేరు లింకు కెనాల్ టన్నెల్ పనులను గురువారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 2026 ఖరీఫ్ నాటికి గోదావరి, మున్నేరు జలాలను మన ప్రాంత రైతులు వినియోగించుకునే విధంగా చేపట్టిన ప్రాజెక్ట్ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. నిర్మాణంలో ఎదురవుతున్న ఇబ్బందులను ఎప్పటి కప్పుడు పరిష్కరిస్తూ పనులు వేగవంతంగా అయ్యేలా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. 8.2 కిలోమీటర్ల సొరంగం తవ్వకం పనులకు గాను ప్రతిరోజు 24 మీటర్ల మేర పనులు చేపట్టి ఇప్పటి వరకు నాలుగు కిలోమీటర్ల పనులు పూర్తి చేయడం జరిగిందని, మిగిలిన టన్నెల్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టులో భాగంగా పోచారం వద్ద పెండింగ్ ఉన్న భూ సేకరణ పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఇరిగేషన్ ఎస్ఇ యం. వెంకటేశ్వర్లు, డిఇ రమేష్ రెడ్డి, తిరుమలాయపాలెం మండల తహసీల్దారు విల్సన్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లపై వెక్కిలి చేష్టలతో ఇబ్బందులకు గురి చేస్తున్న మహిళలను అరెస్టు చేసిన పోలీసులు



**కూకట్ పల్లి, అక్టోబర్ 23 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం పోలీసులు ఏరియాలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా పుల్లా రెడ్డి స్వీట్స్ షాప్ నందు కొందరు మహిళలు దారిన పోయే ప్రజలకు తమ వెక్కిలి చేష్టలతో, సైగలతో ఇబ్బంది కలిగిస్తున్నారని స్థానికులు అందించిన సమాచారం మేరకు ఎస్సై నరసింహ, పెట్రోలింగ్ సిబ్బంది తో కలిసి పుల్లా రెడ్డి స్వీట్ షాప్ దగ్గరికి వెళ్లి వారిని అదుపులోకి తీసుకున్నారు. ఈ నేపథ్యంలో ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్న పదిమంది మహిళలను పట్టుకుని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసి స్థానిక ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ కూకట్ పల్లి ముందర హాజరు పరిచారు. ఈ సందర్భంగా మంచి ప్రవర్తన నిమిత్తం బైండోవర్ చేయడం చేసినట్లు తెలిపారు. వీరిలో పదిమందిలో ప్రీవియస్ హిస్టరీ కలిగి ఉన్న ఇద్దరు మహిళలను ఏడు రోజుల నిమిత్తము జ్యూడిషల్ రిమాండ్ కు కు పంపించారు. ఎవరైనా మహిళలు ఇలాంటి నేరాలకు పాల్పడితే చట్టారీత్యా చర్య తీసుకుంటామని, అలాంటి చర్యలకు పాల్పడితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

# శబరిమల యాత్రకు 2వ సారి కాలినడకన బయలుదేరిన అయ్యప్ప భక్తుడు బాలానగర్ వినోద్ స్వామి



**బాలానగర్, అక్టోబర్ 23 (క్రైమ్ మిర్రర్) :** అయ్యప్ప స్వామి దీక్ష తీసుకొని కేరళలోని శబరిమల యాత్రకి కాలినడక బయలుదేరారు ఓ భక్తుడు. 9వ సారి అయ్యప్ప మాల వేసుకుని సందర్భంగా 2వ సారి పాదయాత్ర చేస్తున్నట్లు తెలిపారు. కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ రాజు కాలనీ కి చెందిన వినోద్ స్వామి, శ్రీధర్మశాస్త్ర సంస్థ గడ్డం వెంకటేష్ యాదవ్ గురు స్వామి ఆధ్వర్యంలో బాలానగర్ హెచ్ ఏ ఎల్ అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు వేదమంత్రోత్సవాల నిర్వహించి స్వామీ ఇరుముడి కట్టారు. అనంతరం బాలానగర్ ఈ సేవ అయ్యప్ప స్వామి దేవాలయంలో పడిపూజ నిర్వహించి గురువారం ఉదయం శబరిమల అయ్యప్ప స్వామి దేవాలయం వరకు మహా పాదయాత్ర ప్రారంభించారు. సందర్భంగా వినోద్ స్వామి మాట్లాడుతూ సుమారు 1300 కిలోమీటర్ల పాదయాత్ర 38 రోజులు పాటు కొనసాగుతుందని తెలిపారు. రోజుకు 30 నుంచి 35 కిలోమీటర్లు పాదయాత్ర కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏలిజాల యాదగిరి గురుస్వామి, మురళీధరన్ గురుస్వామి, ఆర్ కే రాజు గురు స్వామి, సుధీర్ శర్మ, బండారి నవీన్ గౌడ్, శ్రవణ్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.




# నేడు చండూరు మున్సిపల్ మడిగల వేలం

**చండూరు, క్రైమ్ మిర్రర్:** చండూరు మున్సిపాలిటీ పరిధిలో ఖాళీగా ఉన్న నాలుగు మడిగలను లీజుకు ఇచ్చేందుకు వేలంపాట కోసం ప్రకటన ఇచ్చారు. నాలుగు దుకాణాలకు ఆరుగురు డీడీలు సమర్పించారు. షాప్ నెంబర్ 2,3 కు రెండేసి చొప్పున...షాప్ నెంబర్ 12,15 కు ఒక్కోటి చొప్పున డీడీలు వచ్చాయి. దీంతో షాప్ నెంబర్ 2,3 కు మాత్రమే శుక్రవారం వేలంపాట నిర్వహించనున్నారు. గతంలో వేలంలో పాల్గొన్నవారు పోటీపడి మరి అడ్డగోలుగా రెంట్ పెంచేశారు. కానీ ఆ తర్వాత వర్కౌట్ కాకపోవడంతో చేతులెత్తేశారు. దీంతో ఆ దుకాణాలు ఖాళీ అయ్యాయి. ఈసారి వేలం పాటలో పాడేవారు పాట పాడే విషయంలో ఎలా వ్యవహరిస్తారో చూడాలి. కానీ ఈసారి పాట పాడి తప్పించుకునే చాన్సు ఇచ్చేది లేదని.. పాట పాడి తప్పించుకోవాలని చూస్తే తగిన చర్యలు ఉంటాయని కమిషనర్ మల్లేశం తెలిపారు.

# ఈనెల 29న రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయండి

- ఎస్సై సంతోష్ గారు



**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** నేలకొండపల్లి పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో సందర్భంగా ఈనెల 29న నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్లో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని నేలకొండపల్లి ఎస్సై సంతోష్ కోరారు. రోడ్డు ప్రమాద బాధితులు తలసేమియా, సికిల్ సెల్, డెంగ్యూ వ్యాధుల తీవ్రత ఎక్కువగా ఉండటం వల్ల సమయానికి బ్లడ్ బ్యాంకులో రక్త నిలువలు లేక పోవడం వల్ల మరణాలకు గురవుతున్నారని, అలాంటి వారి సమస్యలను దృష్టిలో పెట్టుకొని రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నామని, ఈ రక్తదాన శిబిరంలో రక్తదానం చేసి ప్రాణ దాతలుగా నిలవాలని సూచించారు. ఈ రక్తదాన శిబిరానికి మండల ప్రజలు, యువతీ,యువకులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.




## అక్రమంగా తరలిస్తున్న ఇరవై క్వింటాళ్ల ప్రజా పంపిణీ బియ్యం పట్టివేత...

**దేవరకొండ టౌన్ అక్టోబర్ 23 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** గురువారం రోజు ఉదయం దేవరకొండ మండలం శేరిపల్లి గ్రామ శివారు లో %ఎ%.నారాయణ రెడ్డి %ూ× , వీ%.శివ పిసి-5114, రాజకుమార్ %ూజ%-5139 పెట్రోల్లింగ్ నిర్వహిస్తుండగా నసర్లపల్లి గ్రామం, చింతపల్లి మండలం నుండి దేవరకొండ వైపు వెళ్తున్నా వాహనం TATA -S నెం TS31 T 0193 ను ఆపి తనికి చేయగా ఆ వాహనం లో ప్రజాపంపిణీ బియ్యం 50 బస్తాలు ఒక్కొక్క బస్తా దాదాపు 40కేజి లు మొత్తం గా 20 క్వింటాలు ఉన్నాయి. యజమాని వివరాలు ఆరా తీయగా షైక్ మురియాభీ %ఔ/శీ% జానీమియా వయస్సు: 45సం. కులం:ముస్లిం %=/శీ% నసర్లపల్లి గ్రామం, చింతపల్లి మండలం. అనే మహిళా అక్రమంగా తక్కువ రేటుకు గ్రామ ప్రజల వద్ద కొని ఎక్కువ దరలకు అమ్మడానికి నాగర్ కర్నూల్ జిల్లా, వంగూర్ మండలం, తిమ్మాయిపల్లి గ్రామం తరలించి అక్కడ నాయిని సంపతయ్య %ూ/శీ% పెద్ద బాలయ్య కు అమ్ముతున్నట్లు తెలుసుకొని దేవరకొండ పోలీసు స్టేషన్ లో కేస్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు దేవరకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.వెంకట్ రెడ్డి తెలిపిన్నారు.

## ఎంపీ చామల పై వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలి

**యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నల్లెడ తిర్మల్ రెడ్డి**



**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** భువనగిరి పార్లమెంటు సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి పైన మాజీ శాసనసభ్యుడు గాదరి కిశోర్ చేసిన వాక్యాలను యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నల్లెడ తిర్మల్ రెడ్డి ఖండించారు.గురువారం ఒక ప్రకటనలో తెలుపుతూ గాదరి కిషోర్ నోటికి వచ్చిన మాటలు మాట్లాడుతున్నారు,మీరు తక్షణమే మా భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డికి క్షమాపణ చేపాలని కోరారు. మీతాటి ఆకు చప్పుళ్ళకు ఎవరు భయపడరని,తన వ్యాఖ్యలను ఉపసంహరణ చేసుకోవాలని, లేనిచో తుంగతుర్తి నియోజకవర్గంలో దిష్టి బొమ్మ దగ్ధం చేస్తాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో నూతనకల్ మండలం యువజన కాంగ్రెస్ నాయకులు చిత్తలూరి కార్తీక్ గౌడ్, నియోజక వర్గం యువజన కాంగ్రెస్ నాయకులు బాలాజీ నాయక్ , బాదావత్ గణేష్ , మహేష్ గౌడ్ పాల్గొన్నారు.

## గోపాల్ నగర్ లో పార్కు, గుడి, బడి ఎందుకు కట్టించలేకపోయారు?

- ఎన్నికల వాగ్దానాలు మరిచి, కాలనీలో కబ్జాల సమస్యల పరిష్కరించని కూకట్‌పల్లి ఎమ్మెల్యే, కెపిహెచ్బి కార్పొరేటర్ పనితీరుపై గాదె శివ చౌదరి ఫైర్
- పార్కు స్థలాల కబ్జా విడిపించమని ఎందుకు అడగలేదు?
- ప్రశ్నించిన యువ నాయకుడు గాదె శివ చౌదరి

**కూకట్‌పల్లి, అక్టోబర్ 23 (క్రైమ్ మిర్రర్) :** గోపాల్ నగర్ కాలనీలో గత ప్రభుత్వ హయాంలో కబ్జాకు గురైన పార్కు స్థలాలను విడిపించాల్సిందిగా డిమాండ్ చేస్తూ, అసోసియేషన్ సభ్యులుగా ఎమ్మెల్యేను కలిసిన కాలనీవాసులు ఒక లేఖ ఇచ్చి ఉంటే బాగుండేదని కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గాదె శివ చౌదరి అభిప్రాయపడ్డారు. గురువారం ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యేను గోపాల్ నగర్ అసోసియేషన్ సభ్యులు కలిసి తమ సమస్యలను పరిష్కరించమని కోరగా, దానికి ప్రతిస్పందనగా శివ చౌదరి ఈ ప్రకటనను మీడియాకు విడుదల చేశారు. ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే, కార్పొరేటర్లు ప్రజలకు, అసోసియేషన్ సభ్యులకు ఇచ్చిన వాగ్దానాలను వారికి గుర్తు చేయాల్సిందిగా అసోసియేషన్ సభ్యులకు సూచించారు.



### వాగ్దానాలు గుర్తు చేయాలి...

ప్రజా సమస్యలను పట్టించుకోకుండా, కేవలం అసోసియేషన్ సభ్యులమని చెప్పుకోవటం వలన ఉపయోగమేముంది ? అని ఆయన ప్రశ్నించారు. గోపాల్ నగర్‌లో కనీసం ఒక గుడి, బడి, ఆట స్థలము, పార్కు కూడా లేని విషయం ఎమ్మెల్యేకు, కార్పొరేటర్‌కు తెలియదా అని ప్రశ్నించారు. ఉన్న సమస్యలను పరిష్కరించమని ఒత్తిడి చేయాల్సింది పోయి, మళ్ళీ ఇప్పుడు కొత్త సమస్యలు సృష్టించడం వలన ప్రయోజనం లేదన్నారు. గోపాల్ నగర్ కాలనీపై, ప్రజలపై ఎమ్మెల్యే, కార్పొరేటర్‌లకు నిజంగా ప్రేమ ఉంటే, గత ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానం ప్రకారం, కబ్జా అయిన పార్కు స్థలాలను విడిపించి ప్రజలకు అందించడం ద్వారా హామీ నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. కాలనీ కోసం ఇచ్చిన హామీలను అమలు పరచమని అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యేను అడగాలని సూచించారు. బిఆర్ఎస్ నాయకులు, అసోసియేషన్ సభ్యులు హామీ విషయాలను గాలికి వదిలేసి, ఆ అంశాన్ని పక్కదారి పట్టించారని విమర్శించారు. కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ దృష్టికి, గత ప్రభుత్వంలో జరిగిన కబ్జాలు, గోపాల్ నగర్ కాలనీ వాసులకు ఇచ్చిన తప్పుడు వాగ్దానాలను తీసుకెళ్తామని, పరిష్కారం కోసం కృషి చేస్తామని శివ చౌదరి స్పష్టం చేశారు. తమ తప్పుడు వాగ్దానాలపై తాము పోరాటం చేస్తామని, కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ ఎప్పుడూ ప్రజల పక్షాన నిలబడుతుందని గాదె శివ చౌదరి ఉద్ఘాటించారు.

## పోలీస్ ఫ్లాగ్ డే వారోత్సవాలను పురస్కరించుకొని విద్యార్థులకు అవగాహన సదస్సు

**మందమర్రి టౌన్ అక్టోబర్ 23 క్రైమ్ మిర్రర్:** పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం పోలీస్ ఫ్లాగ్ డే వారోత్సవాలను పురస్కరించుకొని మందమర్రి పోలీస్ స్టేషన్ ఆవరణలో గురువారం ‘ఓపెన్‌హౌస్’ కార్యక్రమం ఎస్సై రాజశేఖర్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఘనంగా నిర్వహించారు.పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల ఫిల్టర్ బెడ్ ఏరియా విద్యార్థినీ-విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై పోలీసుల విధులను గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై రాజశేఖర్ మాట్లాడుతూ, శాంతి భద్రతల పరిరక్షణలో అమరులైన పోలీసుల త్యాగాలు,సేవలు భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు. చట్టాన్ని గౌరవించడం, ట్రాఫిక్ నియమాలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సూచించారు.విద్యార్థులకు ప్రస్తుత సమాజంలో కీలకంగా మారిన పలు అంశాలపై పోలీసులు సమగ్ర అవగాహన కల్పించారు. సైబర్ నేరాల తీరు,మోసగాళ్ల వలలో పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అలాగే ఫిర్యాదు చేసేందుకు ఉన్న 1930 నంబరు గురించి వివరించారు.గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల వాడకం వల్ల కలిగే అనర్థాలు, భయంకరమైన పరిణామాలపై హెచ్చరించి, వాటికి దూరంగా ఉండాలని చెప్పారు.బాలికల రక్షణ కోసం ఏర్పాటు చేసిన భరోసా కేంద్రం సేవలు,షీ టీమ్ పనితీరు గురించి వివరించారు. పోలీసు విధులు, ప్రజల రక్షణలో పోలీసుల సేవలు, యాంటీ నార్కోటిక్ డ్రగ్స్ వంటి విభాగాల బాధ్యతలను క్లుప్తంగా తెలిపారు.ఓపెన్‌హౌస్‌లో భాగంగా, విద్యార్థులకు పోలీసు పనితీరును ప్రత్యక్షంగా పరిచయం చేశారు. స్టేషన్‌లో పనిచేసే సిబ్బంది విధులు, బాధితులు ఫిర్యాదు ఇచ్చే విధానం, దానిపై విచారణ జరిగే పద్ధతిని వివరించారు.పోలీసులు వినియోగించే సాంకేతిక పరికరాలైన సీసీ కెమెరాల ప్రాధాన్యం, ఫింగర్ ప్రింట్ డివైస్, ట్రాఫిక్ ఎక్విప్‌మెంట్, ముఖ్యంగా డయల్ 100 విధానం గురించి క్లుప్తంగా చెప్పారు.కాల్ చేసిన వెంటనే పోలీసులు ఎలా స్పందిస్తారో ఆయుధాల వినియోగాన్ని ప్రదర్శించి, విద్యార్థుల ప్రశ్నలకు అధికారులు సమాధానాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏఎస్సై మాజీద్ ఖాన్, మిలింద్ కుమార్, ఇతర పోలీస్ సిబ్బంది, పాఠశాల అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.



## డ్రగ్స్, మాదక ద్రవ్యాలపై వ్యాసరచన పోటీలు

**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఆదేశాల మేరకు నాంపల్లి ఎస్సై కే లింగారెడ్డి ఆధ్వర్యంలో గురువారం నాంపల్లి మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గాంధీజీ హైస్కూల్ విద్యార్థులకు డ్రగ్స్, మాదక ద్రవ్యాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోటీల్లో విద్యార్థులు అధిక



సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు, డైరెక్టర్స్ సరికొండ వెంకన్న, కర్నాటి నాగరాజు, ప్రిన్సిపాల్ అజయ్ కుమార్, వెంకటేష్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.